# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 16 | అక్టోబర్ | 2026 | పేజీలు 12 | www.manamepaper.com






తెలంగాణ సంప్రదాయంలో

# బతుకమ్మది ప్రముఖ పాత్ర



## కలెక్టర్ బి.చంద్రశేఖర్

**తెలంగాణ ప్రజలకు బతుకునిచ్చిన బతుకమ్మ తెలంగాణ సంప్రదాయంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. బతుకమ్మ సంబురాలలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.**

నల్లగొండ–అక్టోబర్ 15( మనం ప్రతినిధి) : బతుకమ్మ ఆడిన అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకించి నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ప్రతిరోజు కొన్ని శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నామని, గురువారం వ్యవసాయ ,ఉద్యాన ,పశుసంవర్ధక, వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మనకు బతుకునిచ్చిన బతుకమ్మ ఉత్సవాలు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రత్యేకించి తంగేడు పూలతో

- మిగతా 2లో..



వర్షాభావంలో

# ప్రత్యామ్నాయ పంటలే మేలు!

## రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

**వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదల నేపథ్యంలో రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచించారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ శాఖ, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌పీఓ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు.**

చింతపల్లి మండలం అక్టోబర్ 15(మనం న్యూస్) : ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్

- మిగతా 2లో..

బీబీనగర్ అభివృద్ధికి

# కట్టుబడి ఉన్నాం

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి..

బునాదిగాని కాల్వ భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం.. సాగునీటి పనులు పూర్తి చేస్తాం

స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ప్రొసీడింగ్స్ పంపిణీ



వివరాలు 2లో..

# ఎల్‌నినో ఎఫెక్ట్!

## ఎండుతున్న వరి పంటలు

### చేతికొచ్చే దశలో వరినీ పశువుల మేపుతున్న రైతు

తిరుమలగిరి అక్టోబర్ 15 (మనం న్యూస్) : ఆరు గాలం కష్టపడి పండించే వరి పంట చేతికి వచ్చే దశలో విద్యుత్ కోతల వలన ఎండిపోతున్న పరిస్థితి మండలంలోని మామిడాల గ్రామంలో ఉంది. మామిడాల గ్రామ సర్పంచ్ బొడ్డు సైదులు ఆరు ఎకరాల వరి పంట వేశాడు. విద్యుత్ కోతల

- మిగతా 2లో..



# బీబీనగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



బీబీనగర్: అక్టోబర్13, (మనం న్యూస్) : మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సాగునీటి కాలువల పనుల విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, చిత్తశుద్ధితో పనులను పూర్తి చేయిస్తామని స్పష్టం చేశారు. బీబీనగర్ మండలంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి అధ్యక్షతన గురువారం మండల కేంద్రంలోని ఫేమస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.

**బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేస్తాం..**

బునాదిగాని కాల్వ భూనిర్వాసితులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అవసరమైన చర్యలు చేపట్టి, క్రాప్ హాలిడే ప్రకటించి కాల్వ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. బస్వాపురం ప్రాజెక్టు నుంచి బీబీనగర్ చెరువు, చిన్నేటి వాగుకు త్వరలో గోదావరి జలాలను తీసుకురానున్నట్లు వెల్లడించారు. జూలూరు--రుద్రవెల్లి బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

**15 వేల మందికి డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు..**

మండలంలో అర్హులైన ప్రజలకు రేషన్ కార్డులు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు అందించడంలో నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సుమారు రూ.13 వేల కోట్ల వ్యయంతో నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలో సుమారు 15 వేల మందికి క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 14 వేల కొత్త రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించిన వివరాలను ప్రస్తావించారు. గృహజ్యోతి పథకం ద్వారా అర్హులకు ఉచిత విద్యుత్, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు.

**ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు ప్రొసీడింగ్స్ పత్రాల అందజేత..**

మండలానికి మొత్తం మొదటి విడతలో 700 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించగా, 64 ఇళ్ల నిర్మాణాలు ఇంకా ప్రారంభం కాలేదని తెలిపారు. రెండో విడతలో 220 ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణం ద్వారా సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, కాసుల ఆంజనేయులు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, ఆగమయ్య గౌడ్, ఉపసర్పంచ్ నర్సింహా రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 15(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు భూదాన్ పోచంపల్లి మండలంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు అధ్యక్షతన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వంగూరి పాండు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ సమక్షంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పెన్షన్ల పంపిణీ, పోచంపల్లి మండలంలోని తాగునీరు, సాగునీటి పరిస్థితులు, అలాగే ప్రజలకు అందుతున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల సకాలంలో అందేలా చూడటం,స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై చర్చించారు.ఈ సమీక్ష సమావేశంలో పోచంపల్లి పీఏసీఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవ రెడ్డి,సామ మధుసూదన్ రెడ్డి,కౌన్సిలర్లు రావుల జంగయ్య,కొండమడుగు ఎల్లస్వామి,కోఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,పట్టణ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావంలో ప్రత్యామ్నాయ పంటలే మేలు!

మొదటి పేజీ తరువాయి

వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు నష్టాలను తగ్గించుకోవచ్చన్నారు.

**వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు, నీటి లభ్యతపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్న నేపథ్యంలో వేరుశనగ, మినుములు, పెసర, జొన్న వంటి తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలని బాలు నాయక్ సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో అధిక నీరు అవసరమయ్యే పంటల సాగుపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

**అధికారుల సూచనలు పాటించాలి**

దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విత్తన శుద్ధి, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణలో వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు పాటించాలని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా, అవసరమైన సాంకేతిక సలహాలు అందించేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొంతం అలివేలు సంజీవరెడ్డి, జటావత్ హరినాయక్, కొండూరి పవన్ కుమార్, ముచ్చర్ల గిరి, ఎరుకల వెంకటయ్య గౌడ్, లింగంపల్లి వెంకటయ్య, దాసరి శ్రీనివాస్ యాదవ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## చందూర్ మార్కండేశ్వర స్వామి ఆలయంలో నేడు కుంకుమార్చన, అన్నదానం

చందూర్, అక్టోబర్ 15, మనం న్యూస్: భక్తుల కొంగు బంగారం, ఆపద్బాంధవుడైన శ్రీ మార్కండేశ్వర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం ఉదయం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు సంబంధించిన వివరాలను ఆలయ కమిటీ నిర్వాహకులు వెల్లడించారు. (శుక్రవారం) ఈరోజు ఉదయం 10:00 గంటలకు శ్రీ మార్కండేశ్వర స్వామి వారి సన్నిధిలో అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన కుంకుమార్చన పూజా కార్యక్రమం నేత్రపర్వంగా ప్రారంభమవుతుంది. భక్తులు ఈ విశేష పూజలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కుంకుమార్చన పూజా కార్యక్రమం పూర్తయిన తర్వాత, మధ్యాహ్నం 1 గంటలకు భక్తులందరి కోసం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. పూజకు విచ్చేసే భక్తులందరూ ఈ తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి అనుగ్రహాన్ని పొందాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు కోరారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ పవిత్ర కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని ఉభయ దేవాలయ కమిటీ నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ఎల్‌నినో ఎఫెక్ట్!

మొదటి పేజీ తరువాయి

వలన పంటకు నీరు సక్రమంగా అందక ఎండిపోయిన వరి పంటను పశువులకు మేతగా మొపుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక, మరోవైపు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కాలువల ద్వారా సరైన సమయానికి నీరు అందక రైతులు తీవ్రశీగా ఇబ్బంది పడుతు న్నారని తెలిపారు. విద్యుత్ కోతలు ఉండడంతో సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చే ముందే వేసిన పంట ఎండిపోవడంతో పశువుల మేతగా వరి పంట మారిపోయిందన్నారు. నీటి సదుపాయం లేకపోవడం, శ్రీరామ్ సాగర్ కాలువల నుంచి సరైన సమయానికి సాగునీరు విడుదల కాకపోవడంతో బోర్లు, బావులలో నీటిమట్టం తగ్గుముఖ పట్టింది. కంటికి రెప్పలా కాపాడుకున్న ఆరు ఎకరాల వరి పంట కాపుకొచ్చే దశలో నీరు లేక ఎండిపోవడంతో, వేరే దారి లేక పంటను పశువుల మేతగా మేపాల్సి వచ్చిందని సర్పంచ్ కన్నీటిపర్యంతమయ్యారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన పంటలకు తగిన నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సర్పంచ్ సైదులు కోరారు.

## తెలంగాణ సంప్రదాయంలో బతుకమ్మది ప్రముఖ పాత్ర

మొదటి పేజీ తరువాయి

చేసిన బతుకమ్మ మనకు ఎన్నో విలువలను నేర్పిస్తుందని అన్నారు. దసరా, నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి కరుణా కటాక్షాలు జిల్లా ప్రజలందరిపై ఉండాలని, ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనే శక్తిని ఆ భగవంతుడు జిల్లా ప్రజలందరికీ ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలందరికీ ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 22 లోపు అభ్యంతరాలు తెలుపండి



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 15, మనం న్యూస్: జాతీయ ఆరోగ్య మిషన్ లో భాగంగా కాంట్రాక్టు పద్ధతిలో గైనకాలజిస్ట్ ఒకటి, పిడియాట్రిషన్ ఒకటి రెండు పోస్టులకు సెప్టెంబర్ 29 నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 22 లోపు వైద్యారోగ్యశాఖ కార్యాలయానికి వచ్చి తమ అభ్యంతరాలను తెలపాలని డిఎంహెచ్ఓ పెండెం వెంకట రమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# దుర్గామాత పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



తిరుమలగిరి అక్టోబర్ 15 (మనం న్యూస్) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు, కాటకాలు రాకుండా, పంటలు సమృద్ధిగా పండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని దుర్గామాత అమ్మవారిని ప్రార్థించారు. ప్రతి ఒక్కరిపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని వేడుకున్నారు. రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహా రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఏమోజు గోవిందమ్మ రవీందర్, నాగారం మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపెల్లి ఉప్పలయ్య, రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ యాకూబ్ రెడ్డి, మహేందర్, స్థానిక కౌన్సిలర్లు, సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# పనిచేసే వారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయి

**నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమన్న**

**మన మంత్రి అండగా నిధులు వరదలా వస్తాయి**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ గా చలసాని స్పందన రాజీవ్ బాధ్యతల స్వీకరణ**

**రాష్ట్ర పెరిక సంఘం కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు**



నేరేడుచర్ల అక్టోబర్ 15 మనం న్యూస్ : పదవులు ఆశించకుండా కష్టపడి పనిచేసే వారికి ఆ పదవులు వెతుక్కుంటూ వస్తాయని చెప్పడానికి నిదర్శనం చలసాని కుటుంబం అని రాష్ట్ర పెరిక సంఘం కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు అన్నారు. నేరేడుచర్ల పాలక వీడు ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు గురువారం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ గా చలసాని స్పందన రాజీవ్, వైస్ చైర్మన్ గా పాలకవీడు మండలం గుడుగుంట్ల పాలెం గ్రామానికి చెందిన మునగాల భాస్కర్ రెడ్డి తో పాటు 11 మంది డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ సెక్రటరీ సన్నీ రికార్డులపై సిగ్నేచర్ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురపాలక చైర్మన్ అయిన కొనతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రం ఎల్లినినో ప్రభావంతో ఉన్నప్పటికీ మన ప్రాంత రైతులు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి మన ప్రాంతం రైతుల అభివృద్ధి ధ్యేయంగా ఈనెల 12వ తారీకు సాగర్ నీటిని విడుదల చేయడం జరిగింది. సభాధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2006వ సంవత్సరంలో రాష్ట్రంలో అతి పెద్ద వయ-సుకుడిగా నేను మార్కెట్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టారని పార్టీని నమ్ముకుంటే నేను ఈ స్థాయికి వచ్చానని నేడు పదవి బాధ్యతలు చేపట్టిన చలసాని స్పందన రాజీవ్ చిన్న వయసు వారిని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరారు. హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో నేను హుజూర్నగర్ మార్కెట్ చైర్మన్ గా పని చేశానని నిధులు తక్కువగా ఉంటాయని పని ఎక్కువగా ఉంటుందని కానీ మన మంత్రి ఉత్తమ్ అండగా ఉంటే నిధులు వరదల వస్తాయని అవకాశాన్ని అందిపుచ్చుకొని మార్కెట్ అభివృద్ధికి రైతుల శ్రేయస్సు కోసం కష్టపడి చేయాలని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన చైర్మన్ రంగినేని స్పందన రాజీవ్ అన్నారు...ఈ సందర్భంగా చలసాని రాజీవ్ మాట్లాడుతూ.. మా నాయనమ్మ చలసాని జగదాంబ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నో సంవత్సరాలు జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని ఆమె వారసత్వాన్ని అందిపుచ్చుకొని లక్షలాది రూపాయల సంపాదన సైతం అమెరికాలో వదులుకొని ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో సొంత డబ్బులు ఖర్చు పెట్టుకొని పని చేస్తున్నామని ప్రజల ఆశీస్సులతో నేడు మార్కెట్ చైర్మన్ పదవి దక్కిందని ఉత్తమ్ సార్ అడుగుజాడలలో నడుస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్,కోతి సంపత్ రెడ్డి, అరుణ్ కుమార్ దేశముఖ్, నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి,మోతిలాల్, గోపాల్ నాయక్, సుబ్బారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు,పెండెం శ్రీనివాస్ గౌడ్, బొలిశెట్టి లక్ష్మయ్య, కొనతం మంజులారెడ్డి, తాళ్ల సురేష్ రెడ్డి, నూకల సుగుణమ్మ బైరెడ్డి జితేందర్ రెడ్డి రెడ్డాపంగ నాగయ్య,, రెండు మండలాల సర్పంచులు, ఉప సర్పంచు లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అమ్మవారి దీవెనలే కొండంత బలం

సూర్యాపేట సెప్టెంబర్ ఆగస్టు 15 (మనం ప్రతినిధి) : అమ్మవారి దీవెనలే వార్డుకు కొండంత బలమని మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట కిషోర్ కౌన్సిలర్ ఎలుగురి అలివేలు చంటిబాబు, జిల్లా బిఆర్ఎస్ నాయకులు మోత్కూరి సందీప్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 22వ వార్డు జివ్వి చెట్టు వీధిలో గల అమ్మవారి విగ్రహం వద్ద రేబెల్లి సుజాత కుమారులు నవీన్, ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కృపతో వార్డు ప్రజలందరికీ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికత భక్తి భావం పెంపొందించడంతోపాటు ప్రజల మధ్య ఐకమత్యం ఆత్మీయతను బలోపేతం చేస్తాయని అన్నారు. అన్నదానం మహాదానమని అన్నం వృధా చేయకుండా వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. అన్నదాన వితరణ నిర్వహించిన రేబెల్లి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం కమిటీ అధ్యక్షుడు తండు వెంకటేష్ అతిథులను శాలువతో సత్కరించారు.



# రాక్‌వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



బీబీనగర్, అక్టోబర్ 15,(మనం న్యూస్): మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామ పరిధిలోని రాక్‌వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను కన్నులపండువగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. తెలంగాణ పూల పండుగ విశిష్టతను, మన సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవాన్ని, ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రామానాయుడు, సీఈఓ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ శ్రీరంజని పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యతనివ్వడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సామాజిక స్పృహ, మన సంప్రదాయాల పట్ల అభిమానం పెంపొందుతాయని వారు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. బతుకమ్మ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

సూర్యాపేట, అక్టోబర్ 15 మనం న్యూస్: సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటు పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన వైఖరి ప్రకటించాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు డిమాండ్ చేశారు. గురువారం తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తొండ తిరుమలగిరి మండల కేంద్రంలో సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్ తో కూడిన స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిల పక్షం ఆధ్వర్యంలో సుమారు 80 రోజులకు పైగా వివిధ పోరాట రూపాల్లో నిరసన తెలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకి నిరేత్తనట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం శంషాబాద్ నుండి చెన్నైవరకు సూర్యాపేట మీదుగా ప్రకటించిన మొదటి అలైన్ మెంట్ నే కొనసాగించాలని, ఇక్కడి ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ ప్రకటించే వరకు ఇక్కడి ప్రజలమంతా కలిసి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా అధ్యక్షులు పోరెళ్ల విష్ణు కుమార్, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఎండి గఫార్ ఖాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బషీపంగు సునీల్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనిగా సంతోష్ రెడ్డి, హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేవలమ్మ నాగారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

చౌటుప్పల్, అక్టోబర్ 15(మనం న్యూస్) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామంలో సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా గురువారం ప్రారంభించారు. రేషన్ కార్డు దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్మార్ట్ స్టేషన్ కార్డులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మ మైసయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ సుగుణమ్మ, వార్డు సభ్యులు ఊదరి రమేష్, దోనూరు కిరణ్ రెడ్డి, బొమ్మ శ్వేత, పాక రాము, జిపివో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## చిరు వ్యాపారులు, షాప్‌ల యజమానులతో సమావేశం

తిరుమలగిరి అక్టోబర్ 15 (మనం న్యూస్) : వలిగొండ నుండి తొర్రూర్ జాతీయ రహదారి 930 పి తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తిరుమలగిరి ఎక్స్ రోడ్ లో ఫ్లైఓవర్ నిర్మాణం గురించి స్థానిక చిరు వ్యాపారులు, షాపుల యజమానులు, స్థానిక ప్రజలతో తహశీల్దార్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. చిరు వ్యాపారులు షాప్ల యజమానులు ఫ్లైఓవర్ కాకుండా కూడలి ఏర్పాటుచేసి సిగ్నల్ ఏర్పాటు చేయాలని చెప్పారు. బైపాస్ ఏర్పాటు చేయాలని చెప్పారు. అధికారులు నిబంధనల ప్రకారంగా లైవ్ ఓవర్ పనులు చేస్తామని చెప్పడంతో ఇక్కడ ప్రజలకు



తెలియకుండా డిపిఆర్ చేశారని, ప్రజల నిరసనలను పట్టించుకోకుండా ఫ్లైఓవర్ అధికారులు పనులు చేస్తే తమ నిరసన వ్యక్తం చేస్తూనే ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి నిరంజని, జనగామ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శ్రీధర్ రావు, సూర్యాపేట డిఏఓ హరి ప్రసాద్, మండల తహశీల్దార్ జి.వినోద్ కుమార్, నాగారం సీఐ.నాగేశ్వరరావు, స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి, మున్సిపాలిటీ మేనేజర్ రాజు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కేంద్రం ప్రారంభం

సూర్యాపేట అక్టోబర్ 15 (మనం ప్రతినిధి) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా గురువారం పట్టణంలోని 48వ వార్డులో సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం-వరంగల్-నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సహాయ కేంద్రాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పేట మున్సిపల్ చైర్‌పర్సన్ మారిశెట్టి నివేదిత ఈ సందర్భంగా పటేల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడం బాధ్యతగా భావించాలని సూచించారు. ఓటర్ల నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పించడంతో పాటు, నమోదు సమయంలో అవసరమైన సహాయ



సహకారాలు అందించేందుకు ఇలాంటి సహాయ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం-వరంగల్-నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పట్టభద్రులంతా ఐక్యంగా ముందుకు వచ్చి ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ ముదిరెడ్డి రమణ రెడ్డి గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ షఫీ ఉల్లా గారు, వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ కిందే బతుకుబండి!

**గాలివానకు గజగజ.. ఎండకు విలవిల..**

**నిలువ నీడ కోసం నిరుపేద కుటుంబం ఎదురుచూపులు**

**ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని బానోతు రవి దంపతుల వేడుకోలు**

బీబీనగర్, అక్టోబర్ 15 (మనం న్యూస్): రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు.. కష్టపడి పనిచేస్తేనే కుటుంబానికి పూట గడిచే పరిస్థితి.. అలాంటి నిరుపేద కుటుంబానికి కనీసం తలదాచుకునేందుకు ఓ గూడు కూడా కరువైంది. సొంతింటి కల కంటూ.. ప్రకృతి ప్రకోపానికి వణుకుతూ.. కన్నీళ్లను దిగమింగుకుంటూ కాలం వెళ్లదీస్తున్న ఆ కుటుంబం దీనగాథ హృదయాలను కలచివేస్తోంది. బీబీనగర్ మండలం రాయునిగుండ్ల తండాకు చెందిన బానోతు రవి కుటుంబం వాటర్ ట్యాంక్ కింద ఏర్పాటు చేసుకున్న పూరి గుడిసెలో నివసిస్తూ నిత్యం నరకయాతన అనుభవిస్తోంది.

**గాలివాన వస్తే భయం.. ఎండ వస్తే నిప్పుల కొలిమి!**

వానొస్తే ఎక్కడ తలదాచుకోవాలో తెలియని దుస్థితి.. గాలి వీస్తే గుడిసె ఎగిరిపోతుందేమోనన్న ఆందోళన.. ఎండ మండితే ఆ వేడిని తట్టుకోలేని పరిస్థితి.. ఇలా



ప్రకృతిలో వచ్చే ప్రతి మార్పు ఆ కుటుంబానికి ఓ పరీక్షగా మారింది. పేదరికం ఒకవైపు, నిలువ నీడలేని జీవితం మరోవైపు వారిని తీవ్రంగా కుంగదీస్తున్నాయి. అందరూ తమ కుటుంబాలతో సొంతింట్లో సేదతీరుతుంటే.. రవి కుటుంబం మాత్రం ఎప్పుడు ఏ కష్టం ముంచుకొస్తుందోనన్న భయంతో రోజులు గడుపుతోంది. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు, పైకప్పు మాత్రమే కాదు.. కుటుంబానికి భద్రత, పిల్లలకు భవిష్యత్తుపై భరోసా, మనిషికి ఆత్మగౌరవం. కానీ బానోతు రవి కుటుంబానికి ఆ కనీస భరోసా కూడా లేకుండా పోయింది. వాతావరణం అనుకూలంగా ఉంటేనే కాస్త ప్రశాంతంగా ఉండగలిగే పరిస్థితి. ప్రతికూల పరిస్థితులు ఎదురైతే వారి అవస్థలు వర్ణనాతీతం. కష్టపడి బతుకుతున్నా సొంత గూడు సమకూర్చుకోలేని నిరుపేదరికం ఆ కుటుంబాన్ని వెంటాడుతోంది.

**ఇందిరమ్మ ఇల్లే తమకు అండ..!**

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంపై బానోతు రవి దంపతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. తమ దీనస్థితిని గుర్తించి ప్రభుత్వం తమకు కూడా ఓ ఇల్లు మంజూరు చేస్తే జీవితంలో కొంతైనా భరోసా లభిస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారు. గాలివానలకు భయపడకుండా, ఎండకు ఇబ్బంది పడకుండా కుటుంబంతో కలిసి నాలుగు గోడల మధ్య ప్రశాంతంగా జీవించాలన్నదే తమ కోరికని వారు ఆవేదనతో చెబుతున్నారు. తమ పరిస్థితిని గ్రామ సర్పంచ్ బానోతు గోపీనాయక్ దృష్టికి తీసుకెళ్లిన బాధిత దంపతులు.. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని వేడుకున్నారు. సంబంధిత అధికారులు తమ కుటుంబ పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హతలను పరిగణనలోకి తీసుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**పేదరికంపై గెలవాలంటే ఓ గూడు కావాలి!**

ఆకలి బాధను భరించవచ్చు.. కష్టాలను ఎదుర్కొంటూ పనిచేసి బతకవచ్చు.. కానీ కుటుంబంతో కలిసి తలదాచుకునేందుకు సురక్షితమైన నివాసం లేకపోవడం ఎంతటి దుర్భర పరిస్థితో రవి కుటుంబాన్ని చూస్తే అర్థమవుతుంది. వారికి కావాల్సింది విలాసవంతమైన భవనం కాదు.. గాలి, వాన, ఎండ నుంచి రక్షణ కల్పించే చిన్న ఇల్లు మాత్రమే. ఆ చిన్న గూడు వారి జీవితాల్లో పెద్ద మార్పుకు నాంది కావచ్చు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి బానోతు రవి కుటుంబానికి అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు. అర్హతల మేరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, ఆ నిరుపేద కుటుంబానికి భద్రమైన నివాసం కల్పిస్తే వారి జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతాయి. వాటర్ ట్యాంక్ కింద గడుపుతున్న ఆ కుటుంబం కన్నీటి గాథకు పరిష్కారం లభించి, సొంతింటి కల నెరవేరే రోజు కోసం బాధిత దంపతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# 59 ఏళ్లు పైబడిన చేనేత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పథకాన్ని పునరుద్ధరించాలి

**పర్సన్ ఇన్‌చార్జి కమిటీని నియమించాలి, టెస్కోకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పద్మశాలి సంఘాల నేతల వినతి**



చండూర్, అక్టోబర్ 15: మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని 59 సంవత్సరాలు పైబడిన చేనేత కార్మికులకు ప్రభుత్వం గతంలో అందజేసిన ఎక్స్‌గ్రేషియా పథకానికి సంబంధించిన జీవోను పునరుద్ధరించి, పథకాన్ని తిరిగి అమలు చేయాలని కోరుతూ పద్మశాలి సంఘాల నాయకులు రాష్ట్ర వ్యవసాయ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రిని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చేనేత వృత్తినే జీవనాధారంగా చేసుకొని జీవితాంతం శ్రమించిన కార్మికులు వృద్ధాప్యంలో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా 59 సంవత్సరాలు పైబడిన కార్మికులు వయోభారం, అనారోగ్య సమస్యలు, ఉపాధి అవకాశాల కొరత కారణంగా కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో అమలులో ఉన్న ఎక్స్‌గ్రేషియా పథకం అనేక చేనేత కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించిన జీవోను పునరుద్ధరించి, అర్హులైన చేనేత కార్మికులకు తిరిగి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి కుటుంబాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు.

**టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలి**

తెలంగాణ రాష్ట్ర చేనేత రంగానికి కీలకమైన టెస్కో (తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ)కు ఎన్నికలు నిర్వహించి, ప్రజాస్వామ్యబద్ధంగా పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని నాయకులు మంత్రిని కోరారు. ఎన్నికలు నిర్వహించే వరకు సంస్థ కార్యకలాపాలు సమర్థవంతంగా సాగేందుకు పర్సన్ ఇన్‌చార్జి కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. చేనేత సహకార రంగం అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, సహకార సంఘాల సమస్యల పరిష్కారం కోసం టెస్కోలో సమర్థవంతమైన పరిపాలన అవసరమని వారు పేర్కొన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత కార్మికుల సంక్షేమంతో పాటు సహకార రంగాన్ని బలోపేతం చేసే దిశగా ఎక్స్‌గ్రేషియా పథకం పునరుద్ధరణ, టెస్కోకు ఎన్నికలు, పర్సన్ ఇన్‌చార్జి కమిటీ నియామకం వంటి అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్థపు మురళి, అఖిల భారత పద్మశాలి సంఘం సెక్రటరీ జనరల్ గడ్డం జగన్నాథం, అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇన్‌చార్జి అవ్వారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రుద్రవెల్లిలో పోచమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



బీబీనగర్: అక్టోబర్15, (మనం న్యూస్) : మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, రుద్రవెల్లి గ్రామ సర్పంచ్ జిల్కపల్లి సరళ అశోక్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, బండారి ఆగమయ్య గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, రుద్రవెల్లి దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బీబీనగర్ గ్రంథాలయ నూతన అధ్యక్షుడిగా సదానంద్ గౌడ్

**నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



బీబీనగర్: అక్టోబర్15, (మనం న్యూస్) : మండల గ్రంథాలయ నూతన అధ్యక్షుడిగా నియమితులైన పంజాల సదానంద్ గౌడ్‌కు గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తన మీద నమ్మకంతో చైర్మన్ బాధ్యతలు అప్పగించడం పట్ల ఎమ్మెల్యే, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, మండల నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ టంటం రాఘవేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ ఉప్పలంచి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బస్వరాజ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కాసుల సాయి, పంజాల వేణు, మహేష్, ఆకుల భరత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ గా సర్వోత్తమ్ రెడ్డి గెలుపు ఖాయం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**

కోదాడ, అక్టోబర్ 15(మనం న్యూస్): రాబోయే ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విద్యావంతుడు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు ఖాయమని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, గుండు మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు పగిళ్ల ఉపేందర్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ ఎన్నికల నమోదు కార్యక్రమ ప్రచార కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు బిక్షపతి తో కలిసి యూత్ కాంగ్రెస్ జెండా ఊపి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల ఆధ్వర్యంలో కోదాడ, హుజూర్ నగర్ తోపాటు సూర్యాపేట జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి యువకులు ఓటు నమోదు కొరకు అప్లికేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం సర్పంచి దున్న శ్రీనివాస్, ఉప సర్పంచి నాగరాజు, గుండు శీను, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లపు గోపాల్, వెంకట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కాసాని శివ, విజయ రామారావు, మండల వార్డు మెంబర్ ఫోరం అధ్యక్షుడు మిరియాల శీను, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీఎం రామును పరామర్శించిన జర్నలిస్టులు



ఆత్మకూర్ ఎస్.అక్టోబర్ 15 మనం న్యూస్ : ఆత్మకూర్ ఎస్ ఏపిఎం రామును మండల జర్నలిస్టులు పరామర్శించారు. ఇటీవలే ఏపిఎం కందాల రాము వాళ్ల శ్రీమతి గుండెపోటుతో అకాల మరణం పొందారు గురువారం వారి స్వగృహం నల్గొండలో వారి శ్రీమతి కందాల స్వాతి యొక్క దశదినకర్మ సందర్భంగా మండల జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏపిఎం రామును పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు మడ్డి మల్లేష్ దేవరకొండ సుందర్ మేడి కృష్ణ వట్టికూటి సైదులు ఎరుకల సైదులు తదితరులు పాల్గొన్నారు. రాము వాళ్ళ శ్రీమతి గుండెపోటుతో అకాల మరణం పొందారు గురువారం వారి స్వగృహం నల్గొండలో వారి శ్రీమతి కందాల స్వాతి యొక్క దశదినకర్మ సందర్భంగా మండల జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏపిఎం రామును పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు మడ్డి మల్లేష్ దేవరకొండ సుందర్ మేడి కృష్ణ వట్టికూటి సైదులు ఎరుకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జియాపల్లిలో తాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు!

## అధికారం లేకున్నా ప్రజా సమస్యపై స్పందించిన మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్

## దినేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.లక్షకు పైగా నిధులతో బోరు ఏర్పాటు

### విద్యార్థులకు స్టేషనరీ కిట్ల పంపిణీ

బీబీనగర్: అక్టోబర్15, (మనం న్యూస్) : ప్రజలకు సేవ చేయడానికి పదవులు, అధికారాలు అవసరం లేదని.. సమస్యను చూసి స్పందించే మానవత్వం ఉంటే చాలని బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్ నిరూపిస్తున్నారు. మండలంలోని జియాపల్లి గ్రామంలో తీవ్రంగా వేధిస్తున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఆయన చొరవ తీసుకున్నారు. దినేష్ ఫౌండేషన్ సహకారంతో రూ.లక్షకు పైగా చారిటీ నిధులతో గ్రామంలో బోరు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో గ్రామస్థుల్లో ఆశలు చిగురించాయి.

**ప్రజల కష్టాలు చూసి చలించిన యర్కల సుధాకర్ గౌడ్**

జియాపల్లి గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ ఎరుకల జామున బాలకృష్ణతో పాటు పలువురు గ్రామ-స్థులు మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి, సమస్య పరిష్కారానికి తన వంతు సహకారం అందించేందుకు ముందుకొచ్చారు. అధికార పదవిలో లేకపోయినా ప్రజా సమస్యలపై బాధ్యతతో స్పందిస్తూ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నారు. దినేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.లక్షకు పైగా చారిటీ నిధులతో బోరు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం గ్రామ ప్రజలకు ఊరటనిచ్చే అంశంగా మారింది. బోరు ఏర్పాటు పూర్తయి అందుబాటులోకి వస్తే గ్రామంలో తాగునీటి ఇబ్బందులు తగ్గే



అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**విద్యార్థులకు అండగా సేవా కార్యక్రమం**

తాగునీటి సమస్య పరిష్కారానికే పరిమితం కాకుండా గ్రామంలోని విద్యార్థుల అవసరాలను గుర్తించి దినేష్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, నోట్‌బుక్స్‌తో పాటు ఆట వస్తువులతో కూడిన స్టేషనరీ కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం కల్పించారు. ఒకవైపు గ్రామ ప్రజల మౌలిక అవసరమైన తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపడం, మరోవైపు విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడటం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**సేవే లక్ష్యంగా ముందుకు**

ప్రజల అవసరాలను గుర్తించి, సాధ్యమైనంత మేరకు సహాయం అందించడమే తన లక్ష్యమని మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్ తెలిపారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ సేవా కార్యక్రమాలకు ముందుకొస్తున్న సుధాకర్ గౌడ్, దినేష్ ఫౌండేషన్ చొరవను గ్రామస్థులు అభినందిస్తున్నారు.





# లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారు

చండూరు, అక్టోబర్ 15, మనం న్యూస్ : చండూరు పట్టణంలోని చారిత్రక శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో శరన్నవరాత్ర మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజైన గురువారం రోజున అమ్మవారు సర్వాలంకార భూషితయై శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణలు, అమ్మవారి నామస్మరణతో పరిసరాలు మార్మోగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. లోక కల్యాణార్థం అమ్మవారిని ప్రార్థిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా నిర్వహించబడ్డాయి.

# తిరుమలగిరి మార్కెట్‌కు భారీగా ధాన్యం రాక

తిరుమలగిరి అక్టోబర్ 15 (మనం న్యూస్) : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కు గురువారం భారీగా ధాన్యం వచ్చింది.వరి ధాన్యం బస్తాలు 1,50, 561వచ్చింది పెసర,10 411 బస్తాలు, మొక్కజొన్న 2451 బస్తాలు రాగా 355 మంది రైతులు ధాన్యం తీసుకొచ్చారు.వరి సన్నరకం గరిష్టంగా క్వింటాళ్ల రూ 3661 లు కనిష్టంగా రూ 2238 లు పెసర గరిష్టంగా క్వింటాల్ కు 7610,కనిష్టంగా 3613 మొక్కజొన్న గరిష్టంగా 2553. కనిష్టంగా 2250 ధర పలికింది.వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ కు వచ్చాయని మార్కెట్ అధికారులు తెలిపారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఐకెపి, పిఎసిఎస్ ఏర్పాటు కాక పోవడంతో ముందస్తుగా వరి సేద్యం చేసిన రైతులు వరి కోత కోసి ధాన్యాన్ని తీసుకొచ్చారు. తిరుమలగిరి మార్కెట్ మూడు జిల్లాల సరిహద్దు లో ఉండడంతో జనగాం, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లా లోని మండలాల రైతులు ఇక్కడికి ధాన్యాన్ని తీసుకొస్తున్నారు. ఇతర పంట లైన మొక్కజొన్న, పెసర్లు ధాన్యం పండించిన రైతులు వ్యవసాయ మార్కెట్ కు ధాన్యం తరలిస్తుండడంతో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కు ప్రతిరోజు ధాన్యం భారీగానే వస్తుందని మార్కెట్ అధికారులు వెల్లడించారు.



# క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్

కోదాడ//నడిగూడెం, అక్టోబర్ 15(మనం న్యూస్): స్థానికంగా దసరా పర్వదినం సందర్భంగా ఆర్ స్క్వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. గురువారం టోర్నమెంట్ ను కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, సర్పంచి దున్న శ్రీనివాస్, ఫౌండేషన్ వ్యవస్థాపకులు రేపాల రాకేష్, ఎస్సై తేజస్విని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే టోర్నమెంట్లో పాల్గొని ప్రతిభను చాటుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నందున వారిని ప్రోత్సహించేందుకు క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలంటే ముందుగా మండల, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ప్రశాంత వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలని సూచించారు. క్రీడాకారులకు తమ వంతు సహకారం అందిస్తున్నట్లు ఇకముందు కూడా సహకరిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. నడిగూడెం జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టు భర్తీ చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నడిగూడెం కళాశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. నగదు బహుమతులను ప్రకటించిన దాతలను అభినందిస్తూ సన్మానించారు. పేద విద్యార్థులు చదువుకోవడానికి హై స్కూల్ కళాశాలల కొరకు కొల్లు పాపయ్య కొల్లు వెంకటమ్మ కార్యక్రమానికి వచ్చిన దాతలను పట్టు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి ఎలుగూరి నాగరాజు, మాజీ సర్పంచ్ నూనె నాగన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి, ఎస్సై తేజస్విని, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్, గుండు విజయ రామారావు, రేపాల పురుషోత్తం, కాసాని శివ, కాసాని వెంకన్న వార్డు సభ్యుల సంఘం అధ్యక్షుడు మిరియాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు మిరాజ్ ఉద్దీన్, పాతకోట్ల ప్రకాష్, మధు, ఇంతియాజ్ ,నిర్వాహకులు సతీష్, కిరణ్, గోపాల్ రామకృష్ణ, శ్రీను, ఫౌండేషన్ సభ్యులు చిత్తలూరి అనిల్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ సీటు సాధించిన యాతాకుల వెరోనిక

### ఆనందోత్సవాలతో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు కుటుంబ సభ్యులు



కోదాడ, అక్టోబర్ 15(మనం న్యూస్): నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు దంపతుల పెద్ద కుమార్తె యాతాకుల వేరోనిక ఇటీవల విడుదల చేసిన నీట్ ఫలితాల్లో ఎంబిబిఎస్ సీట్ సాధించి మండల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది, ఎంబిబిఎస్ (డాక్టర్ )సీటు సాధించడం ప్రతి విద్యార్థికి ఒక కల అని తన కూతురు ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు, వేరునితో మాట్లాడుతూ తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో నేను ఈ సీటు సాధించానని అన్నారు, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు కూతురు ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల మండలంలో నాయకులు , అధికారులు మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.



## సాయిసన్నిధిలో వైభవంగా లలితా త్రిపుర సుందరి అవతారం

### కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం.. 108 కలశాలతో బాబాకు విశేష అభిషేకం

### శ్రీ వల్లి కళ్యాణం హరికథతో భక్తిపారవశ్యం



చింతపల్లి మండలం అక్టోబర్ 15(మనం న్యూస్) : దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలంలోని శ్రీ సాయిసన్నిధిలో ఐదవ రోజు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లలిత త్రిపుర సుందరి అవతార పూజా కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉదయం 10 గంటలకు కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించగా భక్తులు భక్తిప్రపత్తులతో పాల్గొన్నారు. అనంతరం బాబాకు మధ్యాహ్న హారతి సమర్పించారు. తదుపరి 108 కలశాలతో చక్కెరతో విశేష అభిషేకం నిర్వహించారు. పూజలు, పారాయణాలు, అభిషేక కార్యక్రమాలతో శ్రీ సాయిసన్నిధి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు సాయినాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ సినీనటి, హరికథా చూడామణి, శ్రీ ఆదిపట్ల శ్రీ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కరాటే కళ్యాణి ఆధ్వర్యంలో శ్రీ వల్లి కళ్యాణం హరికథా గానం నిర్వహించారు. తన హరికథా గానంతో భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందిస్తూ కార్యక్రమాన్ని భక్తిరసభరితంగా సాగించారు. శ్రీ వల్లి కళ్యాణం హరికథ భక్తులను ఆకట్టుకోగా, భక్తులు ఆసక్తిగా ఆలకించారు. భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమాలతో శ్రీ సాయిసన్నిధిలో ఉత్సవ సందడి నెలకొంది. ఐదవ రోజు నిర్వహించిన పూజలు, అభిషేకాలు, హరికథా గానం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించాయి. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మంచికంటి ధనుంజయ్ , కురుమిశెట్టి వెంకటయ్య ఊరే కృష్ణయ్య ,కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీను ఆలయ పూజారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు



మేళ్లచెరువు అక్టోబర్ 15 మనం న్యూస్ : స్థానిక వనదుర్గ అమ్మవారి దేవాలయంలో ఐదవ రోజు అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ వారికి పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి త్రిశ తి పూజ, చండీ మహావిద్య,రాజ్యశ్యామల దశమహావిద్య, పారాయణలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి చండీ నవవర్ణార్చనా, సాయంత్రం అమ్మవారికి శ్రీచక్రార్చన మంత్రపుష్ప నీరాజనం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి సరస్వతి అలంకారం మరియు పిల్లలకి చక్కటి విద్యా కోసం సరస్వతి పూజ, రాజ్యశ్యామల యాగం, పిల్లలకి నాలుక మీద బీజాక్షరాలు కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో బ్రహ్మ శ్రీ వేద మూర్తులు కొంకపాక రాధాకృష్ణ మూర్తి, సీతాకుమారి, భానుకిరణ్ శర్మ, సాయి శర్మ,రామకృష్ణ శర్మ, దీపక్ శర్మ మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్ట మైసమ్మ తల్లి కల్యాణం, బోనాలు

### పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 15 (మనం న్యూస్) : భూదాన్ పోచంపల్లి పట్టణంలోని పెద్ద చెరువు వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణం, నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా గురువారం అమ్మవారి కల్యాణం, బలిహరణం, ఊరేగింపు, బోనాలు కార్యక్రమాన్ని దేవాలయ చైర్మన్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ తడ్క వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేదమంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్లు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగూరి పాండు, మండల అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్,గౌరవ అధ్యక్షుడు ఇబ్రహీంపట్నం అంజయ్య, గుణంగొరి దినేష్ రెడ్డి, పోతగల్లు దానయ్య, కొమ్ము లక్ష్మణ్, గౌరవ సలహాదారులు బొక్క బాల్ రెడ్డి, కొయ్యడ నరసింహ, గునిగంటి మల్లేష్, చేరాల నరసింహ, ఉపాధ్యక్షులు మెరుగు బాలకృష్ణ యాదవ్, కేసారం బాల్ రెడ్డి, నల్ల నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి దొడ్డమోని దినేష్ యాదవ్, సహాయ కార్యదర్శులు సంకు నరసింహ, గోర్కంటి బాలయ్య, దొడ్డమోని ప్రభాకర్, కోశాధికారి మోటె మహేష్, వంగూరి సైదులు, కొమ్ము చంద్రయ్య, సాంస్కృతిక కార్యదర్శి సొల్లు శంకరయ్య, సహాయ సాంస్కృతిక కార్యదర్శి సైదులు సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో రెండో రోజు కొనసాగిన డ్రైడే



కోదాడ, అక్టోబర్ 15(మనం న్యూస్): మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా డ్రై డే కార్యక్రమాన్ని రెండో రోజు కూడా నిర్వహించడం జరిగింది. గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి సారథ్యంలో, గ్రామ సర్పంచి మందుల నాగయ్య పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, దోమల వృద్ధిని అరికట్టి, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డాక్టర్ నాగూర్ బీ, ఆశా వర్కర్లు, వైస్ ప్రెసిడెంట్ జయసింహారెడ్డి, వార్డు సభ్యురాలు అఖిల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ల ఫోరం మండల కమిటీ ఎన్నిక

త్రిపురారం అక్టోబర్ 15 మనం న్యూస్ : త్రిపురారం మండల వార్డు మెంబర్ల ఫోరం మండల కమిటీ ఎన్నిక పోగుల నాగార్జున రెడ్డి స్టేట్ కోఆర్డినేటర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. త్రిపురారం మండలశీ 237మంది వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షునిగా గోపు శ్యాంసుందర్ రెడ్డి11వ వార్డు త్రిపురారం )ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా గండె సైదయ్య ప్రధాన కార్యదర్శులుగా మేఘ్య బాల నాయక్, సింగం అంజయ్య ఉపాధ్యక్షులుగా అవిరెండ్ల రవి, వాంకుడోత్ నాగు,సహాయ కార్యదర్శులు ఉయ్యాల సైదయ్య,మహిళా అధ్యక్షురాలుగా బొడ్డు నరసమ్మ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా పడిశల చంద్రకళ ప్రధాన కార్యదర్శిగా రాతి కింది విజయ, యూత్ అధ్యక్షులుగా అవిరెండ్ల దుర్గాప్రసాద్ బొజ్జ అలివేలు, వలసాని, సైదమ్మ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోగులు నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ వార్డ్ మెంబర్ల సమస్యలను పరిష్కారం దిశగా ఈ కమిటీ పని చేయాలని చెబుతూ వార్డ్ మెంబర్ల ప్రధాన డిమాండ్లైన 3000 రూపాయల గౌరవ వేతనం, ఆరోగ్య బీమా, ఐదు లక్షల ఎక్స్గ్రేషియా, అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలపై వార్డ్ మెంబర్ లో పేర్లు పోటోకాల్ ప్రకారం నమోదు చేయాలని ఇటీవల సాధన కోసం మండల కమిటీ తరపున పోరాటాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. మండల మొత్తం గ్రామ వార్డు నెంబర్లు పాల్గొన్నారు.



# నియోజకవర్గాన్ని కరువు మండలాలుగా ప్రకటించాలి

ఎండిపోతున్న పంట నష్టం పై సమగ్ర సర్వే చేయాలి

రైతులకు నష్టపరిహారం అందించాలి

ఉపాధి కోల్పోయిన రైతు కూలీలకు వెంటనే కరువు భత్యం అందివ్వాలి

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, అక్టోబర్ 15(మనం న్యూస్): నియోజకవర్గంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండిపోతున్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ పక్షాన కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎల్ నినో ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రైతాంగం తీవ్ర కష్టాలు పడుతున్నప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం ముందుస్తు జాగ్రత్తలు తీసుకోలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. సూర్యాపేట కలెక్టరేట్ వద్ద పత్రికా విలేకరులతో మాట్లాడుతూ బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎన్నో ఆశలతో పెట్టుబడులు పెట్టి, అప్పుల పాలై పంటలు సాగు చేస్తే, అవి కళ్లెదుటే ఎండిపోతుంటే గుండెలు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తట్టుకోలేని రైతులు అప్పులు చేసి మరీ వాటర్ ట్యాంకర్లు, జనరేటర్లు తెచ్చుకుని పంటలను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి కనికరం లేదన్నారు. ఎన్నికల వాగ్దానాల్లో చెప్పిన రైతుబంధు, రైతు భరోసా, రు-ణమాఫీ వంటి హామీలు ఏవీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు లేక ఉపాధి కోల్పోయిన కూలీలకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామన్న హామీ కూడా గాలికి కొట్టుకుపోయిందని మండిపడ్డారు. ప్రభుత్వం రైతుల ప్రాణాలు గాలికి వదిలేసి, విలాసాల కోసం, విదేశీ పర్యటనల కోసం, ఫుట్ బాల్ మ్యాచుల కోసం వందల కోట్లు వృధాగా ఖర్చు చేస్తోందని ఆరోపించారు. ఆ వృధా ఖర్చులను తగ్గించుకుని, ఇబ్బందుల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని హెచ్చరించారు. కనీసం ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి సామాన్య ప్రజల వైపు చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా కోదాడ నియోజకవర్గంలోని కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని మండలాలను కరువు మండలాలుగా తక్షణమే ప్రకటించాలి. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పారదర్శకంగా పంట నష్టంపై సమగ్ర అంచనా వేసి ఎండిపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం ప్రకటించి, అప్పుల పాలైన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి. వ్యవసాయ పనులు లేక పూటగడవని పరిస్థితుల్లో ఉన్న రైతు కూలీలకు కరువు భత్యం లేదా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందించాలనీ కోరుతూ ప్రభుత్వం, జిల్లా అధికారులు వెంటనే స్పందించి రైతాంగానికి, కూలీలకు భరోసా కల్పించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.



## కాంగ్రెస్ పార్టీ ఆఫీసును మాజీ మంత్రి జానారెడ్డి సందర్శన

త్రిపురారం అక్టోబర్ 15 మనం న్యూస్ : త్రిపురారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ను సందర్శించిన పెద్దలు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి త్రిపురారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అలంపల్లి జానయ్య మాజీ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు అనుముల వెంకట్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆవిరెండ్ల వీరయ్య,అంబటి రాము, రవినాయక్,సత్యనారాయణ, రాజు,బాలు, మంగ్త ,తదితరులు పాల్గొన్నారు.



## ఆటపాటలు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కుసుమ బాబు

కోదాడ, అక్టోబర్ 15(మనం న్యూస్): కోదాడ పట్టణంలో అలిగిన బతుకమ్మ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు బతుకమ్మ ఆటపాటలను ప్రారంభించారు. మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు నిదర్శనమన్నారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో బతుకమ్మను పూజించడం మన సంస్కృతిలో ప్రత్యేకతను చాటుతుందన్నారు. ఆశ్వయుజ మాసంలో బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకుంటారని, ఈ రోజును విశ్రాంతి దినంగా భావిస్తారని సంప్రదాయాలను భావితరాలకు అందించడంతోపాటు మహిళలంతా కలిసిమెలిసి పండుగను జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. అనంతరం మహిళలు రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ కోలాటాలు, ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ వేడుకలతో పట్టణంలో పండుగ శోభ నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తోట జ్యోతి శ్రీనివాస్, ఎర్నేని నిర్మల, నెమ్మది దేవమని, మాతంగి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

20వ వార్డ్ కౌన్సిలర్ ఎండి.హన్నుబాయ్

చౌటుప్పల్, అక్టోబర్ 15(మనం న్యూస్) : పేద ప్రజల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని చౌటుప్పల్ మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ ఎండి.హన్నుబాయ్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని బంగారిగడ్డ 20వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 20వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల జయమ్మ, చింతల ఉమామహేశ్వరి, కో ఆప్షన్ మెంబర్ ఎండి.బాబాషరీఫ్, నాయకులు ఉడుగు వెంకటేశంగౌడ్, ఎండి.వహీద్, ఎండి.ఇబ్రహీమ్, వార్డు ప్రజలు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.





## శెట్టి గూడెంలో మంచినీటి సమస్యపై అధికారుల పర్యటన

ఆత్మకూర్ ఎస్. అక్టోబర్ 15 మనం న్యూస్ : మండల పరిధిలోని శెట్టి గూడెం గ్రామంలో మంచినీటి సమస్యతో పాటు ఇతర గ్రామ సమస్యలను తెలుసుకునేందుకు మండల ఎంపీడీఓ, ఎంపీఓ అధికారులు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను, ఇతర సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఈ పర్యటన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాచకొండ పరమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రమణ, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# దుర్గా దేవికి కుంకుమార్చన నిర్వహించిన మహిళలు



చౌటుప్పల్, అక్టోబర్ 15(మనం న్యూస్) : చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 18వ వార్డులోని హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ శ్రీ దుర్గా దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గురువారం హనుమాన్ నగర్ కాలనీ మహిళలు, భక్తులు కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు తమ సౌభాగ్యం నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, తమ కుటుంబాలు అష్టైశ్వర్యాలతో మంచిగా ఉండాలని ఆ దుర్గామాతను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు తడక అమర్, కాసోజు మధు, సోనునాయక్, ఉడుత శ్రీకాంత్, బొజ్జ రాజు, కాసోజు వాణి, డోగిపర్తి లల్లి, ముఖ్య అతిథులుగా గుగులోతు అరుణ, కాసోజు లలిత, కందుల ఇంద్ర, భోగిపర్తి నిర్మల, పగడాల కావ్య, భీమిడి సంధ్య, తడక పారిజాత, సబిత, నాగలక్ష్మి, మేఘన, మంగ లావణ్య, శ్రీజ, శైలజ, స్వాతి, ఉమ, కావ్య, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో సర్పంచులకు మొండిచేయి!

**ప్రభుత్వ ఉత్తర్వులకే విలువ లేదా?**

**కాంగ్రెస్ కమిటీ సభ్యులకే ప్రాధాన్యమంటూ బీఆర్ఎస్ సర్పంచుల ఆవేదన**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి**



బీబీనగర్, అక్టోబర్ 15, (మనం న్యూస్) : నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చాల్సిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక వివాదాస్పదంగా మారుతోందని బీబీనగర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో తమకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని, గ్రామస్థాయిలో ప్రజలచే ఎన్నికైన సర్పంచులను పక్కనపెట్టి ఇతర కమిటీ సభ్యుల అభిప్రాయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేసి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

**సర్పంచులనే పక్కనపెడితే ఎలా?.**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజమైన నిరుపేదలకు న్యాయం జరగాల్సి ఉండగా, ఎంపిక ప్రక్రియలో తమకు సమాచారం ఇవ్వడం లేదని సర్పంచులు పేర్కొన్నారు. తమ గ్రామాల్లో ఎవరు నిరుపేదలు, ఎవరికి సొంత ఇళ్లు లేవు, ఎవరికి ఇల్లు అత్యవసరమో తమకు క్షేత్రస్థాయిలో అవగాహన ఉంటుందని తెలిపారు. అలాంటి ప్రజాప్రతినిధులనే పక్కనపెట్టి లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

**ఉత్తర్వులు ఒకలా.. అమలు మరోలా!**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కమిటీల్లో సర్పంచులకు చైర్మన్ బాధ్యతలు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు ఉన్న గ్రామాల్లో ఎంపిక ప్రక్రియలో తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇతర కమిటీ సభ్యుల ప్రమేయంతో జాబితాలు రూపొందిస్తున్నారని, సర్పంచులకు కనీస సమాచారం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ఉద్దేశం నెరవేరాలంటే క్షేత్రస్థాయిలో వాటిని పారదర్శకంగా అమలు చేయాలని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

**జాయింట్‌గా ఎంపిక చేయాలి..**
**గ్రామసభకు అవకాశం కల్పించాలి**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో సర్పంచులు, ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులందరి భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. అవసరమైతే గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రతినిధుల హక్కులను కాపాడటంతో పాటు నిజమైన పేదలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. పేదలకు ఇళ్లు ఇవ్వడమే లక్ష్యమా.. లేక ఎంపికలో రాజకీయాలకు చోటివ్వడమా?.. అన్న ప్రశ్నలు ఈ వ్యవహారంతో తెరపైకి వస్తున్నాయి. అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరగకుండా, ప్రభుత్వ పథకం ఉద్దేశం దెబ్బతినకుండా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సర్పంచులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు చిన్నరావులపల్లి కొమిరె శ్రీకాంత్, బ్రహ్మణపల్లి కొలను వాణి కృష్ణారెడ్డి, రహీంఖాన్ గూడ నవ్య శృతి అరవింద్, జైనపల్లి నక్కర్తి హేమలత నాగేష్, జియాపల్లి సర్పంచ్ ఎరుకల జమున బాలకృష్ణ గౌడ్, పడమటి సోమారం బద్దం అంజయ్య, వెంకిర్యాల చింతల నాగమణి లక్ష్మీనారాయణ, రావిపహాడ్ తండా బానోతు శంకర్ నాయక్, నీలతండ శాంతి పాండు, జియాపల్లి తండా గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గజలాపురం గ్రామస్తుల పోరాటం ఫలించింది!

**విధుల్లోకి తిరిగి చేరిన మల్టీపర్పస్ వర్కర్ కార్మికుడు వెంకటయ్య**

**పత్రికా కథనానికి స్పందన.. న్యాయం జరగడంతో కుటుంబ సభ్యుల్లో హర్షం**




మాడుగులపల్లి అక్టోబర్ 15(మనం న్యూస్) : ప్రజా పోరాటం ఫలించింది.. కార్మికుడికి న్యాయం జరిగింది! నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలం గజలాపురం గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ కుక్కముడి వెంకటయ్య తిరిగి విధుల్లో చేరడంతో ఆయన కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. వెంకటయ్యకు జరిగిన అన్యాయంపై గతంలో పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందన లభించడంతో పాటు, గ్రామస్తులు, కార్మిక సంఘాల నాయకులు చేసిన పోరాటం ఫలించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారుల ఆదేశాలతో విధుల్లోకి..**

వెంకటయ్య వ్యవహారంపై స్పందించిన ఉన్నతాధికారులు జీవో నంబర్ 51 ప్రకారం ఆయనను యథావిధిగా విధుల్లో కొనసాగించేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వెంకటయ్య గురువారం తిరిగి విధులకు హాజరయ్యారు. గత కొన్ని రోజులుగా ఆయన విధులకు దూరంగా ఉండటంపై గ్రామస్తులు, కార్మిక సంఘాల నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**ఐక్యంగా నిలిచిన గ్రామస్తులు..**

వెంకటయ్యకు మద్దతుగా గజలాపురం గ్రామ ప్రజలు ఏకతాటిపై నిలిచారు. ఇటీవల గ్రామానికి వచ్చిన ఎంపీఓ విచారణ సందర్భంగా గ్రామస్తులు తమ మద్దతును స్పష్టంగా తెలియజేశారు. కార్మికుడికి న్యాయం చేయాలంటూ వారు చేసిన ప్రయత్నాలు, కార్మిక సంఘాల పోరాటం, ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా చేసిన కృషి ఫలించడంతో వెంకటయ్య తిరిగి విధుల్లో చేరారు.

**మీడియా కథనానికి స్పందన.. కుటుంబంలో ఆనందం**

పేద కార్మికుడికి జరిగిన అన్యాయాన్ని వెలుగులోకి తీసుకువచ్చి, సమస్య పరిష్కారానికి దోహదపడిన ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులకు వెంకటయ్య కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలిచి న్యాయం జరిగేలా కృషి చేసిన గ్రామ ప్రజలకు, ఉన్నతాధికారులకు, సీఐటీయూ (జxుఖ), ఎంపీడబ్ల్యూ యూనియన్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్మికుల ఐక్యత, ప్రజల మద్దతు, మీడియా చొరవ కలిస్తే అన్యాయంపై విజయం సాధించవచ్చని వెంకటయ్య తిరిగి విధుల్లో చేరిన ఘటన మరోసారి నిరూపించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. తమకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ వెంకటయ్య కుటుంబ సభ్యులు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసుల వాహన తనిఖీలు

పెన్ పహాడ్ అక్టోబర్ 15(మనం న్యూస్) : మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఎస్ఐ నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో గురువారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు వాహనదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ హెల్మెట్ వినియోగం, వాహన బీమా, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా ఎస్ఐ వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపడంవల్ల ఒక్క వ్యక్తి ప్రాణాలు పోవడమే కాకుండా,ఆ వ్యక్తిపై ఆధారపడిన కుటుంబం మొత్తం రోడ్డున పడే ప్రమాదం ఉందని తెలిపారు డ్రైవింగ్ నిర్లక్ష్యం జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని, కుటుంబ సభ్యుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని బాధ్యతగా వ్యవహరించాలని కోరారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, బీమా పత్రాలు కలిగి ఉండాలన్నారు



మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని, అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాములు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# అన్నారం బ్రిడ్జి గ్రామంలో అన్నదానం

పెన్ పహాడ్ అక్టోబర్ 15 (మనం న్యూస్) : మండల పరిధిలోని నాగులపాటి అన్నారం బ్రిడ్జి గ్రామంలోని కనకదుర్గమ్మ ఆలయంలో గ్రామానికి చెందిన దాతలు తండు ఎల్లయ్య నాగమ్మ, తండు వెంకన్న భవాని, తండు పరశురాం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం అన్న ప్రసాద వితరణను ఘనంగా నిర్వహించారు ముందుగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు ఈ



సందర్భంగా అన్న ప్రసాద్ దాతలను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు శాలువాలతో సత్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుందరి రామారావు,యగ్గడి మధువర్మ, వార్డు సభ్యులు వెంకన్న, రవి, యగ్గడి రంగయ్య, మేకల అంతయ్య, చెరుకు ఉపేందర్, యగ్గడి పురుషోత్తం, కటకం వెంకన్న, ముదిగొండ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నేతకు ఎమ్మెల్యే బాలు నాయక్ పరామర్శ

**ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై ఆరా.. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలింపు**



దేవరకొండ అక్టోబర్ 15 (మనం న్యూస్): చందంపేట మండలం గాగిళ్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తంగెళ్ల రామకృష్ణారెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గురువారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. రామకృష్ణారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, అందుతున్న వైద్య సేవలపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ నుంచి పోలేపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా డీసీఎం వాహనం ఢీకొనడంతో రామకృష్ణారెడ్డి గాయపడినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే ఆసుపత్రికి చేరుకుని, ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

**మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు**

రామకృష్ణారెడ్డికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు, వైద్యులకు సూచించారు. అనంతరం హైదరాబాద్‌కు తరలించేందుకు ఏర్పాటు చేసిన అంబులెన్స్‌లో ఆయనను దగ్గరుండి ఎక్కించి, మెరుగైన చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకుని ఎమ్మెల్యే స్వయంగా ఆసుపత్రికి చేరుకుని పరామర్శించడం, మెరుగైన వైద్యం కోసం చొరవ తీసుకోవడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, మహ్మద్ రయీస్, దొండేటి మల్లారెడ్డి, కిన్నెర హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కడంలో లైట్ వెయిట్ ఇటుకల కంపెనీ వ్యవహారం!

**మనం న్యూస్ పేపర్ ఎఫెక్ట్.. రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు**

**భూమి సర్వే నిర్వహించిన ఆర్ఐ.. శుక్రవారం పూర్తి నివేదిక ఇస్తామన్న సర్వేయర్**

**భూసేకరణ ప్రక్రియలో కొంత పురోగతి.. మిగతా శాఖల అధికారులు స్పందించేదెప్పుడు?**

**అధికారుల చర్యలపై గ్రామస్థుల్లో చర్చ.. తదుపరి పరిణామాలపై ఉత్కంఠ**

మాడుగులపల్లి, అక్టోబర్ 15 (మనం న్యూస్) : నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలోని లైట్ వెయిట్ ఇటుకల కంపెనీకి సంబంధించిన భూమి వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై మనం న్యూస్‌లో వచ్చిన కథనానికి స్పందనగా రెవెన్యూ అధికారులు కదిలినట్లు తెలుస్తోంది. ఎమ్మార్వో ఆదేశాల మేరకు ఆర్ఐ సర్వేయర్‌ను తీసుకువచ్చి భూమిని సర్వే చేయించారు. భూసేకరణకు సంబంధించిన ప్రక్రియలో కొంత పురోగతి జరిగినట్లు వెల్లడవుతుండగా, పూర్తి వివరాలతో కూడిన నివేదికను శుక్రవారం అందజేస్తామని సర్వేయర్ తెలిపినట్లు సమాచారం. ఇప్పటివరకు భూమి వ్యవహారంపై నెలకొన్న సందేహాల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ వ్యవహారంలో రెవెన్యూ శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు కూడా స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**మనం న్యూస్ పేపర్ ఎఫెక్ట్.. కదిలిన రెవెన్యూ యంత్రాంగం!**

కుక్కడం గ్రామంలోని లైట్ వెయిట్ ఇటుకల కంపెనీకి సంబంధించిన భూమి వ్యవహారంపై వెలువడిన కథనాల నేపథ్యంలో ఎమ్మార్వో ఆదేశాల మేరకు ఆర్ఐ సర్వేయర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించినట్లు తెలిసింది. ఈ పరిణామంతో భూమికి సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, భూసేకరణ వివరాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి కొంత పరిశీలన, సర్వే పూర్తయినట్లు సమాచారం. అయితే పూర్తి స్థాయి వివరాలు, సర్వేలో గుర్తించిన అంశాలు, భూసేకరణకు సంబంధించిన వాస్తవ పరిస్థితులు అధికారిక నివేదిక అందిన తర్వాతే స్పష్టమయ్యే అవకాశం ఉంది.




**శుక్రవారం పూర్తి నివేదిక.. ఏ వివరాలు వెల్లడిస్తారు?**

సర్వే నిర్వహించిన అనంతరం పూర్తి వివరాలతో కూడిన నివేదికను శుక్రవారం అందజేస్తామని సర్వేయర్ తెలిపినట్లు సమాచారం. ఈ నివేదికలో భూమి హద్దులు, విస్తీర్ణం, భూసేకరణకు సంబంధించిన వివరాలు ఎంతవరకు వెల్లడవుతాయన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే కొంత ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తున్న నేపథ్యంలో, మిగిలిన వివరాలపై రెవెన్యూ అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. నివేదిక అందిన తర్వాత ఎమ్మార్వో స్పందించి భూమి వ్యవహారానికి సంబంధించిన పూర్తి వాస్తవాలను వెల్లడిస్తారా? భూసేకరణ ప్రక్రియలో జరిగిన పరిణామాలను వివరిస్తారా? అన్నది వేచి చూడాలి.

**మిగతా శాఖల అధికారులు ఏమి చేస్తున్నారు?**

రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహిస్తున్నప్పటికీ, కంపెనీకి సంబంధించిన ఇతర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ఎప్పుడు స్పందిస్తారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కంపెనీకి అవసరమైన అనుమతులు, నిబంధనల అమలు, ఇతర శాఖల పరిధిలోని అంశాలపై అధికారికంగా వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఒక శాఖ సర్వే నిర్వహించినంత మాత్రాన మొత్తం వ్యవహారంపై స్పష్టత వచ్చినట్లు కాదని, సంబంధిత శాఖలన్నీ తమ పరిధిలోని అంశాలను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఆయా శాఖలు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నాయన్న వివరాలు అధికారికంగా తెలియాల్సి ఉంది.

**నివేదిక తర్వాతైనా చర్యలు ఉంటాయా?**

మనం న్యూస్ కథనం వెలువడిన తర్వాత రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించడం, నివేదిక అందజేస్తామని సర్వేయర్ తెలిపినట్లు సమాచారం రావడం ఈ వ్యవహారంలో కీలక పరిణామంగా కనిపిస్తోంది. అయితే సర్వే నివేదిక అందిన తర్వాతే తదుపరి చర్యలపై పూర్తి స్పష్టత రానుంది. భూమి వ్యవహారంపై రెవెన్యూ శాఖ తన ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్న నేపథ్యంలో, మిగతా సంబంధిత శాఖలు కూడా ఎప్పుడు స్పందిస్తాయి? సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడిస్తాయా? నిబంధనల ఉల్లంఘనలు ఏవైనా ఉంటే చర్యలు తీసుకుంటాయా? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చకు వస్తున్నాయి. ప్రజల్లో నెలకొన్న సందేహాలకు తెరదించాలంటే సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించి, వాస్తవాలను పారదర్శకంగా వెల్లడించాల్సిన అవసరం ఉంది. శుక్రవారం అందజేయనున్నట్లు తెలిపిన సర్వే నివేదికలో ఎలాంటి వివరాలు ఉంటాయి? దాని ఆధారంగా తదుపరి చర్యలు ఏవిధంగా ఉంటాయి? మిగతా శాఖల అధికారులు ఎప్పుడు స్పందిస్తారు? అన్నది వేచి చూడాల్సిందే.


కుక్కడంలో లైట్ వెయిట్ ఇటుకల కంపెనీ దుమ్ము దుమారం!

మనం




## వ్యాపారంలో నాణ్యత, న్యాయమైన ధరలే కీలకం

**మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**

నల్గొండ, అక్టోబర్ 15 ( మనం న్యూస్) : వినియోగదారులకు నాణ్యమైన చికెన్‌ను న్యాయమైన ధరలకు అందించి వారి ఆదరాభిమానాలు పొందాలని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి సూచించారు.గురువారం జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శివ తిరుమల చికెన్ సెంటర్‌ను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నగర అభివృద్ధిలో భాగంగా కొత్త వ్యాపార సంస్థలు ఏర్పాటవడం సంతోషకరమన్నారు.వ్యాపారులు నాణ్యతకు ప్రాధాన్యమిన్వా,వినియోగదారులకు అందుబాటు ధరల్లో సరుకులు అందించాలని సూచించారు.యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా వ్యాపార రంగంలో రాణించాలని,తమతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించేలా ఎదగాలని ఆకాంక్షించారు.నూతన వ్యాపార సంస్థలు స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు నగర ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుమ్ముల మోహన్ రెడ్డి, వంగూరు లక్ష్మయ్య, కార్పొరేటర్లు ఇబ్రహీం, గోగుల గణేష్, పున్న గణేష్, చికెన్ సెంటర్ నిర్వాహకుడు స్నేహ డీలర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

పెన్ పహాడ్ అక్టోబర్ 15 (మనం న్యూస్): కనకదుర్గ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు అమ్మవారి మండపాల వద్ద అన్న ప్రసాద వితరణను గురువారం ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా మండల కేంద్రంలోని మీసేవ వద్ద శ్రీ దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ మండపం వద్ద 5వ వార్షికోత్సవంను పురస్కరించుకొని దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణను నిర్వహించారు. అంతకు ముందు శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకరణలో ఉన్న అమ్మవారికి దాతలు, భవానీలు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద దాతలను ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు శాలువాలతో సత్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దాతలు సత్య గార్డెన్స్ ఫంక్షన్ హాల్ సురుగు అనిత శంకర్, దండ శంభా రెడ్డి, గుండెబోయిన చిన్న మల్లయ్య నాగమ్మ, మెంతబోయిన లింగరాజు, దిడ్డి సతీష్ సంధ్యలతో పాటు పలువురు దాతలు, కమిటీ సభ్యులు మెంత బోయిన మల్లేష్, గుండెబోయిన గణేష్, మున్న రవి, ముండ్ల గోపి, గుండెబోయిన నవీన్, మల్లయ్య, మున్న చిన్నకొమ్ములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీట్ మెకానైజేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలి

**గ్రామీణ తపాల ఉద్యోగుల కుదింపును నిలిపివేయాలి**

**అవాస్తవిక టార్గెట్లను తగ్గించాలి**

**జిడిఎస్ లను ఎనిమిదో వేతన సంఘంలో చేర్చాలి**

**ఎస్ ఎస్ మహాదేవయ్యను విధుల్లోకి తీసుకోవాలి**

**పార్మెంట్ ఉద్యోగులతో సమానంగా పెన్షన్ గ్రాడ్యుటీ వైద్య సౌకర్యాలు కల్పించాలి**



సూర్యాపేట అక్టోబర్ 15 (మనం న్యూస్): తపాల శాఖలో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగుల కుదింపుకు పోస్టల్ శాఖ చేపట్టిన బీట్ మెకనైజేషన్ వెంటనే పోస్టల్ శాఖ ఉపసంహరించుకోవాలని ఏఐజీడీఎస్యు (ఆలిండియా గ్రామీణ డాగ్ సేవక్స్ యూనియన్) సూర్యాపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి పి.దివ్య,అధ్యక్షులు జి. నాగరాజు, ట్రెజరర్ సిహెచ్. పుల్లయ్య అన్నారు ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ కేంద్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద గ్రామీణ తపాల ఉద్యోగులు ధర్నా నిర్వహించగా పాల్గొని మాట్లాడారు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జిడిఎస్ ఏబీపీలను బీట్ మెకనైజేషన్ పేరుతో డివిజన్ మొత్తంలో 80 నుంచి 100 పోస్టులను రద్దు చేయాలని చూస్తోందని దీంతో గత 30, 40 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ రోజున ఏబిపిఎం పోస్టులను తర్వాత బిపిఎం పోస్టులను కుదింపు చేసి వారిని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు జిడిఎస్ లను ఎనిమిదవ వేతన సంఘంలోకి తీసుకోవాలని, వారిపై మోపుతున్న అవాస్తవికమైన ఆచరణ సాధ్యం కానీ టార్గెట్లను వెంటనే నిలిపివేయాలని, డిపార్ట్మెంట్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న జిడిఎస్ లకు పెన్షన్, గ్రాట్యుటీ, వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు నిరంతరం జిడిఎస్ ల భవిష్యత్తు కోసం ఉద్యమిస్తున్న మాజీ ఆలిండియా జనరల్ సెక్రటరీ ఎస్ ఎస్ మహాదేవయ్యను కక్ష పూరిత ధోరణితో డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు సర్వీస్ ఫ్రమ్ రిమూవ్ చేశారని జీడిఎస్లో పక్షపాతి అయిన వారి కోసం నిరంతర ఉద్యమిస్తున్న ఎస్ఎస్ మహాదేవయ్యను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు జిడిఎస్లు ఈనాడు పొందుతున్న సౌకర్యాలని ఏఐజీడీఎస్యు యూనియన్ ద్వారా సాధించినవేనని తెలిపారు కేంద్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు నవంబర్ 4న సర్కిల్ కార్యాలయం వద్ద నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని అదేవిధంగా నవంబర్ 12న నిర్వహించనున్న ఒకరోజు టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని జీడిఎస్ లకు అన్యాయంగా తలపెట్టిన బీట్ మెకానైజేషన్ నిలుపుదల చేసే వరకు డిసెంబర్లో నిరోధిక సమ్మెను చేపట్టనున్నట్లు తెలిపారు పోరాటాలతోనే ఏదైనా సాధిస్తామని ప్రతి పోరాటానికి ముందడుగు వేయాలని దేనికి భయపడద్దని కోరారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మిథున్, తిరపయ్య, భిక్షం, కలిముల్లా, మగత, బిక్షం, సంతోష్, జలాల్,శ్రీను, మల్లయ్య, సంతోష్, ఆయా గ్రామాల నుండి విచ్చేసిన జిడిఎస్ లు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.8 వేల ఆర్థిక సాయం

బీబీనగర్, అక్టోబర్ 15 (మనం న్యూస్): మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన కోర్ని పెద్ద బస్వయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గ్రామ సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ రూ.5 వేలు, సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ రూ.3 వేలు అందించడంతో మొత్తం రూ.8,000 ఆర్థిక సాయం అందించారు. మృతుని కుటుంబానికి అండగా నిలిచి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు తోరుపునూరి రవి, గ్రామశాఖ అధ్యక్షుడు మేకల కుమారస్వామి, కోర్ని మైసయ్య, మేకల బాలయ్య, కోర్ని చంద్రయ్య, అంబటి చంద్రయ్య, బుయ్య బస్వయ్య, న్యాలపట్ల జ్ఞానేశ్వర్, కోర్ని గణేష్, పొట్టోళ్ల అశోక్, రత్నని మల్లేష్, కోర్ని బస్వయ్య, కోర్ని జంగయ్య, కోర్ని పాండు, కోర్ని చిన్న చంద్రయ్య, కోర్ని రాములు, కోర్ని వెంకటేష్, కోర్ని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# SGFI రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు తిప్పర్తి మండల విద్యార్థులు

**అభినందించిన ఎస్సై రవికుమార్**

తిప్పర్తి, అక్టోబర్ 15: గత నెల 25వ తేదీన నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం చెరువు అన్నారం గ్రామంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి SGFI (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 హ్యాండ్ బాల్ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన తిప్పర్తి మండల విద్యార్థులను తిప్పర్తి ఎస్సై రవికుమార్ అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు ప్రదీప్ రెడ్డి మరియు జస్వంత్ లు ప్రస్తుతం నల్గొండలోని ఇరా స్కూల్ ఆఫ్ లెర్నింగ్ పాఠశాలలో చదువుతున్నారు. ఈ విద్యార్థులు ఈ నెల 16, 17, 18 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి అండర్-14 హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లో పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై, నల్గొండ జిల్లాకు, తిప్పర్తి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా హ్యాండ్ బాల్ కోచ్ వీణ అక్బర్ (NIS), సీనియర్ క్రీడాకారులు హ్యాండ్ బాల్ యూసుఫ్ బాబా, జహంగీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.






# అమ్మ హాస్పిటల్ లో మరో మైలురాయి

**ఆధునిక రోబోట్ టెక్నాలజీ తో కీళ్ల మార్పిడికి శస్త్ర చికిత్సలు**

**ప్రారంభించి డాక్టర్ సుధీర్ కు అభినందనలు తెలిపిన డాక్టర్లు**

పెన్ పహాడ్ అక్టోబర్ 15 (మనం న్యూస్): మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామ వాస్తవ్యులు ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ యాజమాన్యంలో సూర్యాపేట పట్టణంలో నిర్వహిస్తున్న అమ్మ హాస్పిటల్ లో ఆధునిక టెక్నాలజీతో కీళ్ల మార్పిడిలో రోబోట్ చికిత్సలకు సంబంధించిన మరో మైలురాయిని డాక్టర్ రామకృష్ణ డాక్టర్ విజయలక్ష్మిలు గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ రోబోట్ శస్త్ర చికిత్సలు నిర్వహించుకోవాలంటే హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లవలసి ఉండగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మ హాస్పిటల్ లోనే ఆర్థోపెటిక్ వైద్య నిపుణులు సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం సూర్యాపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు కూడా ఎంతో శుభసూచికమని తెలిపారు ఈ అవకాశాన్ని ఆర్థోపెడిక్ రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వరూప లక్ష్మి,హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కంటి వైద్య శిబిరానికి స్పందన

పెన్ పహాడ్ అక్టోబర్ 15 (మనం న్యూస్):మండలంలోని ధర్మపురం గ్రామంలో సూర్యాపేట కు చెందిన అరుణ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్. చామంతి మాట్లాడుతూ గ్రామాల్లో నివసించే ప్రజలు వారి కంటి చూపును మెరుగు పరిచేందుకు తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో సుమారు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అందులో పది మందికి కంటి ఆపరేషన్ కోసం తమ ఆసుపత్రికి సిఫారస్ చెయ్యడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగరి దివ్య లింగస్వామి,కంటి వైద్య సిబ్బంది సైదులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

బీబీనగర్: అక్టోబర్15, (మనం న్యూస్) : మండలంలోని పడమటి సోమారం గ్రామంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు గురువారం చివరి రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రతిష్ఠ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పిట్టల అశోక్, సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, లింగారెడ్డి, గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య, ఉపసర్పంచ్ ప్రదీప్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఉమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల అండ

**మృతుడి కుటుంబానికి రూ.15.5వేల ఆర్థిక సాయం**



బీబీనగర్, అక్టోబర్ 15 (మనం న్యూస్): బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన గొలనుకొండ శ్రీరాములు అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబాన్ని గురువారం బీఆర్ఎస్ గ్రామ నాయకులు పరామర్శించి అండగా నిలిచారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మొత్తం రూ.15,500 ఆర్థిక సహాయం అందజేశారు. రాఘవపురం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండారు రాఘవేందర్ గౌడ్ రూ.10 వేలు, బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ రూ.2 వేలు, బీఆర్ఎస్ మండల నాయకుడు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రూ.2 వేలు, బీఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు అంబటి పరశురాం రూ.1,500 అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుంటిమీది అశోక్, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు బుయ్య కిషోర్ గౌడ్, వార్డు సభ్యుడు గుంటిమీది విజయ రవీందర్, గొలనుకొండ ధర్మయ్య, మాజీ వార్డు సభ్యులు కోర్ని బసవయ్య, అంబటి పరమేష్, రాపర్తి శ్రీశైలం, శివగోని సుదర్శన్, బుయ్య యాదగిరి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



## రుద్రవెల్లిలో ఘనంగా పోచమ్మ బోనాల జాతర

బీబీనగర్: అక్టోబర్15, (మనం న్యూస్) : మండల పరిధిలోని రుద్రవెల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా యువజన సంఘం నాయకులు తమ వంతు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఎరసాని లింగస్వామి యాదవ్, లక్ష్మణ్ యాదవ్, కాటం వెంకటేష్ యాదవ్, పన్నీరు కనకరాజు, పోల శివకుమార్ యాదవ్, పూల శివ, కాటం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జయమ్మ రిజర్వాయర్‌తో నారాయణపేట ప్రాంతానికి కొత్త వెలుగులు

**నాలుగు దశాబ్దాల పోరాటానికి ఫలితం..**
**సాగునీటితో సస్యశ్యామలం కానున్న పల్లెలు**

**భూములు కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తాం**

**దివంగత చిట్టెం నర్సిరెడ్డికి ప్రాజెక్టు అంకితం: కుంభం శివకుమార్ రెడ్డి**



నారాయణపేట, అక్టోబర్ 15(మనం న్యూస్): నారాయణపేట ప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడంతో ఈ ప్రాంతంలో సాగునీటి ఆశలు చిగురించాయి. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా నారాయణపేట మండలం పెరపల్లి గ్రామంలోని జయమ్మ చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసేందుకు గురువారం భూమిపూజ నిర్వహించారు. జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను, నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ సత్యనారాయణ రైతులతో కలిసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జయమ్మ రిజర్వాయర్ ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమని, ఎన్నో ఏళ్ల పోరాటం, రైతుల త్యాగాల ఫలితంగా నేడు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.

**నాలుగు దశాబ్దాల పోరాటానికి ఫలితం..**
**నారాయణపేట అభివృద్ధే లక్ష్యం**

జయమ్మ చెరువును రిజర్వాయర్‌గా మార్చేందుకు దశాబ్దాలుగా అనేక కష్టాలు, అవమానాలు, ఆటంకాలను ఎదుర్కొంటూ పోరాటం సాగించామని కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు. గతంలో ఈ ప్రాంత సాగునీటి సమస్యపై ఎన్నోసార్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లామని, అభివృద్ధికి అవకాశం వచ్చినప్పుడు ఈ ప్రాంతానికి సాగునీటిని తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపిస్తామని ఇచ్చిన మాటకు అనుగుణంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

జయమ్మ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో సాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు వ్యవసాయ రంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నీటి వసతి మెరుగుపడటం ద్వారా రైతులకు వ్యవసాయంపై భరోసా కలుగుతుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో నారాయణపేట ప్రాంతం సస్యశ్యామలంగా మారాలన్నదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. దివంగత నాయకుడు చిట్టెం నర్సిరెడ్డి ఆశయాలను స్మరించుకుంటూ, ఆయనకు ఈ ప్రాజెక్టును అంకితం చేస్తున్నట్లు కుంభం శివకుమార్ రెడ్డి భావోద్వేగంగా ప్రకటించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నర్సిరెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పనులకు వేగం**

మక్తల్-నారాయణపేట-కొడంగల్ సాగునీటి ప్రాజెక్టు మంజూరు కావడంలో, నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం కీలకమని కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, నిధుల చెల్లింపులకు గ్రీన్ ఛానల్ విధానం, భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల పరిహారం పెంపు వంటి అంశాలను ప్రస్తావించారు. ఈ ప్రాంత ప్రజల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరించుకుంటూ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. సాగునీటి ప్రాజెక్టు ద్వారా రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలగాలంటే నిర్మాణ పనులు సకాలంలో పూర్తికావడం ముఖ్యమని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

**రైతుల త్యాగాలను మరువం.. పరిహారంలో అన్యాయం జరగనివ్వం.**

జయమ్మ రిజర్వాయర్ నిర్మాణం కోసం భూములు అందిస్తున్న రైతుల త్యాగాలను ఎప్పటికీ మరవబోమని కుంభం శివకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు తమ భూములను అందించడం వల్లే ఈ ప్రాజెక్టు సాకారమవుతోందని, వారి సహకారాన్ని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

భూముల పరిహారం విషయంలో ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకూడదని పేర్కొంటూ, రైతుల పొలాల్లో ఉన్న బావులు, బోర్లు, చెట్లు, షెడ్లు తదితర ఆస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హమైన ప్రతి ఆస్తినీ నమోదు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. భూములు కోల్పోతున్న కుటుంబాలు తమ జీవనాధారాన్ని కోల్పోయి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరిహారం అందించే ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ, అర్హులైన రైతులందరికీ న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. రైతులు తనపై, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు.

**విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం..**

నారాయణపేట ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు. ఈ రంగాల్లో వందల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులను తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టులతో పాటు మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కూడా తమ లక్ష్యమని వెల్లడించారు. ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, ప్రాంత అభివృద్ధి కోసం తమ చివరి శ్వాస వరకు కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. జయమ్మ రిజర్వాయర్ నిర్మాణం విజయవంతంగా పూర్తయి రైతులకు సాగునీటి భరోసా కల్పించాలని ఆకాంక్షించారు.

**రైతుల సహకారంతో ప్రాజెక్టు విజయవంతం కావాలి..**

జయమ్మ రిజర్వాయర్ నిర్మాణానికి భూములు అందిస్తున్న రైతులకు, గ్రామ సర్పంచ్ ఆంజనేయులుకు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కుంభం శివకుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సహకారంతో నిర్మాణ పనులను విజయవంతంగా పూర్తి చేసి, ఈ ప్రాంతాన్ని సాగునీటి పరంగా అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.